VC NEWS

# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ మంగళవారం 01 జూలై 2025

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 337

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



## దేశంలో విస్తారంగా వర్షాలు



## అంగన్‌వాడీలను దేశానికి ఆదర్శంగా

# తీర్చిదిద్దుదాం

**నిరాదరణకు గురైన తల్లిదండ్రులకు పిల్లల వేతనాల నుంచి వాటా**

**సంక్షేమ శాఖలపై సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి**

హైదరాబాద్: తెలంగాణలోని అంగన్‌వాడీ కేంద్రాలను దేశానికి రోల్‌మోడల్‌గా నిలిచేలా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమం, దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్ల సాధికారత శాఖలపై సీఎం తన నివాసంలో సోమవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "అంగన్‌వాడీ కేంద్రాలకు నిర్మించే నూతన భవనాలను పిల్లల అవసరాలకు తగినట్లు కంటెయినర్ల తరహాలో డిజైన్ చేయించాలి. వాటిని సౌర ఫలకలు, బ్యాటరీ బ్యాకప్‌తో ఏర్పాటుచేయాలి. అంగన్‌వాడీల్లో పౌష్టికాహారం అందజేత, పర్యవేక్షణ, నిర్వహణపై 100 రోజుల కార్యాచరణ రూపొందించాలి. కర్ణాటకలో జొన్న రొట్టెలను ఇస్తున్నారు. పోషకాహార నిపుణులతో చర్చించి... ఇక్కడా మహిళా సంఘాలతో వాటిని అందించేలా చూడాలి. తెలంగాణ ఫుడ్స్, విజయ డెయిరీ ఉత్పత్తులను ఇవ్వాలి. అనాథ పిల్లలకు పాలిటెక్నిక్ కళాశాలలతోపాటు ఏటీసీల్లోనూ ప్రవేశాలు కల్పించాలి. సింగపూర్‌లోని నైపుణ్య శిక్షణ కేంద్రాలకు పంపే వారిలో అనాథలకూ చోటుకల్పించాలి. ఓఆర్‌ఆర్ పరిధిలోని మురికివాడలు, వలస కార్మికులు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లోని చిన్నారుల కోసం మొబైల్ అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటు చేయాలి.

**అస్సాంలో మాదిరి అమలుకు కసరత్తు**

సంతానమున్నా... నిరాదరణకు గురవుతున్న తల్లిదండ్రులకు ప్రభుత్వం అండగా నిలవాల్సి ఉంది. ఉద్యోగుల వేతనాల నుంచి నేరుగా వారి తల్లిదండ్రుల బ్యాంకు ఖాతాలకు 10-15% జమయ్యే అంశాన్ని పరిశీలించాలి. అస్సాంలో ఇప్పటికే అటువంటి పథకం అమలవుతోంది. ఇతర రాష్ట్రాల్లో ఇంకా అటువంటివి ఏవైనా ఉంటే పరిశీలించి ఒక నివేదిక సమర్పించాలి. ట్రాన్స్‌జెండర్లకు ట్రాఫిక్ విభాగంలో అవకాశం కల్పించాం. వారి సేవలను రవాణా, దేవాదాయ, వైద్యారోగ్య శాఖలతోపాటు ఐటీ, ఇతర కంపెనీలకు విస్తరించాలి. తెలంగాణ రైజింగ్-2047 డాక్యుమెంట్‌లో చిన్నారులు, మహిళలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమానికి తీసుకోవాల్సిన చర్యలపై విధానాలు రూపొందించాలి. దివ్యాంగుల మధ్య వివాహాలకు, వివిధ పథకాల్లో వారికి ప్రోత్సాహకాలను కల్పించేందుకు అధ్యయనం చేసి వచ్చే మంత్రిమండలి సమావేశం నాటికి నివేదిక సమర్పించాలి" అని ఆదేశించారు.





# 19 మంది మృత్యువాత

# పాశమైలారంలో

- మందుల కర్మాగారంలో మహా విపత్తు
- పాశమైలారంలోని సిగాచీ ఇండస్ట్రీస్‌లో విస్ఫోటం
- మంటల్లో చిక్కుకుని 19 మంది మృత్యువాత
- కానరాని ఐదుగురి ఆచూకీ
- మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం
- పీఎం మోదీ, సీఎం రేవంత్‌రెడ్డిల దిగ్భ్రాంతి
- కొనసాగుతున్న సహాయ చర్యలు

**ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను మంత్రులు దామోదర్ రాజనర్సింహ, గడ్డం వివేక్‌లు పరామర్శించారు. బాధిత కుటుంబాల సభ్యులకు ధైర్యం చెప్పారు. క్షతగాత్రుల్లో ఎవరికీ ప్రాణాపాయం లేదని, ఇద్దర్ని మెరుగైన చికిత్స కోసం అపోలో హాస్పిటల్‌కు తరలించామన్నారు. ప్రమాద ఘటనను రాజకీయం చేయొద్దని కోరారు.**

సంగారెడ్డి:రాష్ట్ర చరిత్రలోనే ఘోర పారిశ్రామిక ప్రమాదం చోటుచేసుకుంది. సోమవారం ఉదయం హైదరాబాద్ శివారులోని సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం పాశమైలారం పారిశ్రామికవాడలో సిగాచీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఔషధ పరిశ్రమలో భారీ విస్ఫోటం సంభవించింది. ఇప్పటివరకు 31 మృతదేహాలను వెలికితీయగా శిథిలాల కింద మరికొందరు చిక్కుకొన్నారని, మృతుల సంఖ్య పెరుగుతుందని అధికారులు చెబుతున్నారు. పేలుడు సమయంలో ఏకంగా 700-800 డిగ్రీల ఉష్ణోగ్రత ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ కారణంగానే అక్కడ పనిచేస్తున్న వారిలో ఐదుగురు సజీవ దహనమయ్యారు.ప్రమాద తీవ్రతకు పరిశ్రమ భవనంలో 14 అంగుళాల మందంతో ఉన్న ప్లింత్‌బీమ్‌లు సైతం విరిగి, కుప్ప కూలిపోవడంతో నష్టతీవ్రత అనూహ్యంగా పెరిగింది. పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ ఇలంగోవన్ క్వాలిటీ కంట్రోల్ విభాగం నుంచి కిందికి దిగుతున్న సమయంలోనే పేలుడు జరగడంతో ఆయన మృతదేహం 50 మీటర్ల దూరం వరకు ఎగిరి పడిందంటే పరిస్థితి తీవ్రతను ఊహించవచ్చు. ఈ ఘటనపై ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు.





## పార్టీ అధ్యక్ష పదవి ఎంపికవేళ

**బిజెపికి ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా**

**కిషన్ రెడ్డిని కలిసి రాజీనామా లేఖ అందచేత**

**మీకో దండం...మీ పార్టీకో దండం అంటూ వ్యాఖ్యలు**





## అమిత్ షా వ్యాఖ్యలు దురదృష్టకరం

**నక్సల్స్‌లో చర్చలు జరపాలంటే ప్రోత్సహించినట్లు**

**అమిత్ షా వ్యాఖ్యలపై మండిపడ్డ పిసిసి చీఫ్ మహేశ్**

## ఇంజినీరింగ్ పేమెంట్ సీట్ల భర్తీ వివరాలు ఎందుకివ్వరు?





**ఉన్నత విద్యా మండలికి సమాచార కమిషన్ నోటీసులు**

**కళాశాలల నుంచి వివరాలు ఎందుకు తీసుకోలేదంటూ నిలదీత**

# రామచంద్రుడే రాష్ట్ర కమల దళపతి

**రామచంద్రుడే రాష్ట్ర కమల దళపతి అధ్యక్ష పదవికి ఒక్క నామినేషనే దాఖలు**

**అనేక సమీకరణాలను పరిగణనలోకి తీసుకుని ఖరారు చేసిన అధిష్ఠానం**

**ఈటలకు నిరాశే.. నామినేషన్ కార్యక్రమానికి దూరం**



హైదరాబాద్: తెలంగాణ కమలదళానికి కొత్త సారథి ఎన్నికపై గత కొన్నాళ్లుగా నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. అధ్యక్ష పదవి రేసులో అనేక పేర్లు వినిపించినా.. సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ ఎన్.రామచందర్‌రావుకే జాతీయ నాయకత్వం పగ్గాలు అప్పగించింది. అనేక సమీకరణాలను విశ్లేషించి... రాష్ట్ర సీనియర్ నేతల అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకొని న్యాయవాది, ఆర్‌ఎస్‌ఎస్ మూలాలున్న రామచందర్‌రావు పేరును ఖరారు చేసింది. అధ్యక్ష ఎన్నిక ప్రక్రియలో భాగంగా సోమవారం రామచందర్‌రావు ఒక్కరు మాత్రమే నామినేషన్ దాఖలు చేయడంతో ఆయన ఎన్నిక లాంఛనంగా మారింది. అధ్యక్ష పదవికి చివరి వరకు రేసులో ఉన్న మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు నిరాశే మిగిలింది. ఆయన సోమవారం పార్టీ కార్యాలయానికి కూడా రాకపోవడం చర్చనీయాంశమైంది. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్.. తనకు నామినేషన్ వేసేందుకు అనుమతి ఇవ్వలేదంటూ పార్టీకి రాజీనామా చేశారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి పార్టీ కార్యాలయంలో రాజీనామా లేఖ అందజేశారు. ఈ సందర్భంగా రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలు కలకలం రేపాయి. ఎన్నికల రిటర్నింగ్ అధికారులు శోభా కరంద్లాజే, యెండల లక్ష్మీనారాయణలకు నామినేషన్ పత్రాలను అందజేస్తున్న ఎన్.రామచందర్‌రావు. చిత్రంలో చంద్రశేఖర్, సునీల్ బన్సల్, పొంగులేటి సుధాకర్‌రెడ్డి, బండి సంజయ్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, డీకే అరుణ, కిషన్‌రెడ్డి, పైడి రాకేశ్‌రెడ్డి, గరికపాటి మోహన్‌రావు తదితరులుకోలాహలంగా నామినేషన్ ప్రక్రియసోమవారం భాజపా రాష్ట్ర కార్యాలయంలో రామచందర్‌రావు నామినేషన్ ప్రక్రియ కోలాహలంగా జరిగింది. ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి, కేంద్ర మంత్రి శోభా కరంద్లాజేకు ఆయన రెండు సెట్ల నామినేషన్ పత్రాలను అందజేశారు.





# ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే ప్రమాదం

**క్షతగాత్రులకు హరీష్ రావు పరామర్శ**

**మృతుల కుటుంబాలకు కోటి పరిహారం డిమాండ్**

గోదావరి ట్రైబ్యునల్ పరిశీలించకుండా.. బనకచర్ల ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు ఇచ్చేది లేదని కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ తేల్చి చెప్పడాన్ని స్వాగతిస్తున్నామని భారాస సీనియర్ నేత హరీశ్‌రావు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. "ఇది భారాస పార్టీ పోరాటంతో సాధించిన విజయం. బనకచర్ల పేరిట గోదావరి జలాలను అక్రమంగా తరలించుకుపోయే ఏపీ కుట్రలకు ఇది చెంపపెట్టు.

# అక్రమ నిర్మాణాలపై..

## చేతులు దులిపేసుకుంటున్నారు



హైదరాబాద్: నగరంలో అక్రమ నిర్మాణాల తొలగింపునకు సంబంధించి అధికారులు అనుసరిస్తున్న తీరుపై హైకోర్టు అసంతృప్తి వ్యక్తంచేసింది. ఆయా అధికారుల ఫొటోలను ట్యాంక్‌బండ్‌పై ప్రముఖంగా ప్రదర్శించాలని వ్యాఖ్యానించింది. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం ఖానామెట్‌లోని తమ భూమిలో ప్రైవేటు వ్యక్తులు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు చర్యలు తీసుకోవడం లేదంటూ సయ్యద్ రహీమున్నీసా, మరో ఏడుగురు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి సోమవారం విచారణ చేపట్టారు."అక్రమ నిర్మాణాల తొలగింపునకు ఉత్తర్వులు జారీ అయినట్లు స్టాండింగ్ కౌన్సిల్ చెబుతోంది. ఆ ఉత్తర్వులను టాస్క్‌ఫోర్సుకు అప్పగించామని జీహెచ్ఎంసీ కమిషనర్ చెబుతుండగా... పోలీసుల భద్రత లేదని టాస్క్‌ఫోర్సు, అది శాంతిభద్రతల సమస్యంటూ పోలీసులు... ఎవరికి వారు చేతులు దులిపేసుకుంటున్నారు" అని న్యాయమూర్తి పేర్కొన్నారు. 'అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకుండా నగర విధ్వంసానికి వీరే బాధ్యులంటూ.. స్టాండింగ్ కౌన్సిల్‌తోపాటు ఆయా అధికారుల చిత్రాలను రాత్రి కూడా కనిపించేలా ట్యాంక్‌బండ్‌పై పోస్టర్లు వేయించాలి' అని వ్యాఖ్యానించారు. పిటిషనర్లు ఇచ్చిన వినతిపత్రంపై ఏం చర్యలు తీసుకున్నారో చెప్పాలని ఆదేశిస్తూ విచారణను వాయిదా వేశారు.

# పార్టీ అధ్యక్ష పదవి ఎంపికవేళ

హైదరాబాద్: పార్టీపై గతకొంతకాలంగా బహిరంగ విమర్శలు చేస్తూ..పార్టీ విధానాలను తప్పుపడుతూ వచ్చిన ఎమ్మెల్యే రాజాసింగ్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవికి నామినేషన్ల ప్రక్రియ జరుగుతున్న వేళ ఆ పార్టీలో ఈ కీలక పరిణామం చోటు చేసుకుంది. బీజేపీకి గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా చేశారు. రాజీనామా లేఖను రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డికి సోమవారం హైదరాబాద్‌లో అందజేశారు. అనంతరం పార్టీ కార్యాలయంలో వద్ద విలేకర్లతో ఎమ్మెల్యే రాజా సింగ్ మాట్లాడుతూ.. రాష్ట్ర అధ్యక్ష పదవికి నామినేషన్ వేసేందుకు వెళ్లితే.. తనను అడ్డుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆ క్రమంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎమ్మెల్యే రాజా సింగ్ వివరించారు. కిషన్ రెడ్డికి లిఖిత పూర్వకంగానే లేఖ రాసినట్లు తెలిపారు. పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు కిషన్ రెడ్డికి చెప్పి.. లేఖ రాశానన్నారు. ఎమ్మెల్యేగా డిస్ క్వాలీఫై చేసేలా అసెంబ్లీ స్పీకర్‌కు లేఖ పంపమని ఆయనతో పేర్కొన్నట్లు చెప్పారు. 2014 నుంచి ఎన్నో ఇబ్బందులు పడ్డానన్నారు. తాను టెర్రరిస్టుల హిట్ లిస్ట్‌లో ఉన్నానని గుర్తు చేశారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాకూడదని పార్టీలోని కొందరు పెద్ద నాయకులు కోరుకుంటున్నారని వివరించారు. అందుకు ఇక తాను బీజేపీలో కొనసాగలేనని ఆయన స్పష్టం చేశారు. తనకు మద్దతు ఇస్తే.. పార్టీ నుంచి సస్పెండ్ చేస్తామంటూ తన అనుచరులను కొందరు బెదిరించారని ఆరోపించారు. బీజేపీ అధ్యక్ష పదవికి పోటీ చేసేందుకు తాను ముహూర్తం సైతం చూసుకున్నానని తెలిపారు. ఈ క్రమంలో రాజీనామా చేస్తూ..మీకో దండం..



మీ పార్టీకో దండమని బీజేపీ అగ్రనాయకత్వాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే రాజా సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మరో వైపు తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా రామచందర్ రావు పేరును పార్టీ అగ్రనాయకత్వం ఖరారు చేసింది. ఇప్పటికే ఆయన నామినేషన్ దాఖలు చేశారు. రామచందర్ రావు పేరును మంగళవారం ప్రకటించే అవకాశముంది. అదీకాక కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఆదివారం తెలంగాణలో పర్యటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడిగా రామచందర్ రావు పేరును ఎంపిక చేసినట్లు రాష్ట్ర నేతలకు ఈ సందర్భంగా అమిత్ షా సూచించినట్లు తెలుస్తోంది. ఆయన పేరును అధికారికంగా పార్టీ ఎన్నికల కమిటీ మంగళవారం ప్రకటించనుంది. ఇక మరో నామినేషన్ దాఖలైతే ఎన్నికలు అనివార్యమయ్యే పరిస్థితి ఏర్పడేది. కానీ నామినేషన్ దాఖలు చేసేందుకు తన అనుచర గణంలో పార్టీ కార్యాలయానికి వెళ్లిన ఎమ్మెల్యే రాజాసింగ్‌ను లోపలికి అనుమతి ఇవ్వలేదు. దీంతో బీజేపీకి రాజాసింగ్ గుడ్ బై చెప్పారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవికి తనను నామినేషన్ వెయ్యనివ్వలేదని ఆరోపించారు. బీజేపీ అధ్యక్ష పదవికి నామినేషన్ వేయడానికి వస్తే.. తన మద్దతుదారులను కొందరు బెదిరించారని, జాతీయ కౌన్సిల్ సభ్యులు మద్దతు ఇవ్వకుండా బెదిరించారనర్నారు. పార్టీలో ఉంటారా? సస్పెండ్ చేయాలా? అని హెచ్చరించారని తెలిపారు. నామినేషన్ పత్రాలపై సంతకాలు చేయనివ్వలేదన్నారు. నా నామినేషన్ పత్రంపై సంతకం చేసేందుకు పది మంది సిద్ధంగా ఉన్నారని.. కానీ, మద్దతుదారులను నామినేషన్‌పత్రంపై సంతకాలు చేయనివ్వలేదని విమర్శించారు. నా విషయంలో లక్షలాది మంది కార్యకర్తలు బాధపడుతున్నారన్నారు. రామచందర్‌రావుకు అధ్యక్ష పదవి ఇవ్వడంపై కార్యకర్తల్లో అసంతృప్తి ఉందన్నారు. 2014 నుంచి అనేక

ఇబ్బందులను ఎదుర్కొంటున్నానన్నారు. బీజేపీ అధ్యక్ష పదవి ఎవరికి ఇవ్వాలో ముందే డిసైడ్ చేశారని, అన్నారు. ఆ పార్టీకి రాజీనామా చేసిన హిందుత్వం కోసం పోరాడుతూనే ఉంటానన్నారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాకుండా ఉండేందుకు బీజేపీ నాయకులు అడ్డుపడుతున్నారని ఆరోపించారు. ఇంకోవైపు ఎమ్మెల్యే రాజాసింగ్‌తో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సమావేశమయ్యారు. పార్టీకి రాజీనామా చేయడంపై మరోసారి ఆలోచించాలంటూ రాజాసింగ్‌కు బండి సంజయ్ సూచించారు. అయితే పార్టీకి రాజీనామా నిర్ణయం జరిగిపోయిందంటూ స్పష్టం చేశారు. దీనిపై పునరాలోచన లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు కుండ బద్దలు కొట్టారు.

# అమిత్ షా వ్యాఖ్యలు దురదృష్టకరం



హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ గురించి కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ నక్సల్స్‌ను ప్రోత్సహిస్తుందని కేంద్ర మంత్రి చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఆపరేషన్ కగార్ విషయంలో నక్సల్స్‌తో చర్చలు జరపాలని కోరడం తప్పా అని ప్రశ్నించారు. దేశంపై దాడి చేసిన టెర్రరిస్టుల విషయంలో బీజేపీ ఎలాంటి ధోరణి వ్యవహరించిందో అంతా చూశారన్నారు. 'ట్రంప్ ఆదేశిస్తే.. టెర్రరిస్టుల విషయంలో వెనకడుగు వేసిన మీరా మమ్మల్ని విమర్శలు చేసేది' అంటూ ÷ర్ అయ్యారు. శాంతి భద్రతలు, దేశ రక్షణ విషయంలో కాంగ్రెస్ రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పాకిస్తాన్‌తో యుద్ధం చేసి ట్రంప్ చెప్తే మధ్యలో ఆపేశారని దుయ్యబట్టారు. దేశ పౌరులు లెఫ్ట్ ఉద్యమంలో ఉంటే వారితో సీజ్ ÷ర్ చేసి వారితో ఎందుకు చర్చలు జరపరని ప్రశ్నించారు. కేంద్రంలో ఫాసిస్ట్ మోడీ పాలనకు వ్యతిరేకంగా ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే తెలంగాణకు వస్తున్నారని తెలిపారు. జూలై 4నఎ ల్బీస్టేడియంలో జరిగే గ్రామస్థాయి అధ్యక్షుల సభలో ఖర్గే పాల్గొంటారని తెలిపారు. గ్రామ శాఖ అధ్యక్షులు నుంచి మండల, జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, అనుబంధ సంఘాలు రాష్ట్ర స్థాయి నేతల వరకు 25 వేల మంది ఈ సభలో పాల్గొంటారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కాగా.. ఎల్బీ స్టేడియంలో జులై 4న ఏర్పాటు చేయనున్న సభ ఏర్పాట్లను సోమవారంకాంగ్రెస్ నేతలు పరిశీలించారు. జూలై 4న ఎల్బీస్టేడియంలో నిర్వహించనున్న గ్రామస్థాయి అధ్యక్షుల సమ్మేళనం సభకు ఏఐసీసీ చీఫ్ ఖర్గే ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ సందర్భంగా సభ ఏర్పాట్లను పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిట శ్రీహరి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి తదితరులు పరిశీలించారు.

# క్వాంటమ్ కంప్యూటింగ్‌ను అందిపుచ్చుకోవాలి




గుర్తుచేశారు. ప్రభుత్వ సర్వీసులు అన్నిసేవలను ఆగస్టు 15వ తేదీ నాటికి వాట్సాప్ చాట్ బోట్ ద్వారానే నిర్వహిస్తాయని స్పష్టం చేశారు. జనవరి ఒకటోవ తేదీ నాటికి క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ అమరావతి నుంచి ప్రారంభమవుతుందని ప్రకటించారు. దీనికోసం ఎకో సిస్టంతో పాటు యూజ్ కేస్‌లు కూడా రావాలని సూచించారు. టాప్ ఏఐ యూసేజ్‌లో చైనా, యూఎస్, ఇండియా మాత్రమే ముందు ఉన్నాయని వివరించారు. టిసీఎస్ మనతో ముందునుంచి ట్రావెల్ చేస్తోందని.. ఇప్పుడు డేటాలింక్‌పై పనిచేస్తుందని చంద్రబాబు వెల్లడించారు. 'నిజానికి క్వాంటమ్ కంప్యూటింగ్‌ను ప్రమోట్ చేయాలనుకున్నాం. దీనిపై ముఖ్యమైన వ్యక్తులను ఆహ్వానించాలనుకున్నాం. ఆ సమయంలోనే భారత ప్రభుత్వం క్వాంటమ్ కంప్యూటింగ్ మిషన్‌ను అనౌన్స్ చేసింది. వెంటనే కామకోటి మా వద్దకు వచ్చి ఈ విషయం చెప్పారు. వెంటనే నేను కేంద్ర ప్రభుత్వాన్ని అడిగా... వారు ఓకే చెప్పారు. ఎలా ముందుకు వెళ్లాలని కూడా అడిగాం. ఈ రంగంలో మరింతమంది ముందుకు రావాలని ఎకో సిస్టంను టీసీఎస్, ఐబీఎం, ఎల్ అండ్ టీ ద్వారా చేయగలిగాం. ఐటీపై ఆలోచన చేస్తే చాలదు... దానికి ఎకోసిస్టం క్రియేట్ చేయాలి. ఐటీని నేను 1983-84లోనే అప్లైడ్ చేశాను. లోకేష్ పుట్టిన సమయం అది. దానిలో భాగంగా నేను అమెరికా వెళ్లాను.... మైక్రోసాఫ్ట్‌తో పాటు అన్ని నగరాలు తిరిగి ప్రయత్నం చేశాను. బ్రిటిష్ వాళ్లు మన కోహినూరు డైమెండ్‌ను తీసుకుపోయినా.. ఇక్కడ ఇంగ్లీష్ వదిలి వెళ్లారు. నేను అమెరికా నుంచి తిరిగి రాగానే అనేక ఇంజనీరింగ్ కాలేజ్‌లు ప్రారంభించి ఐటీ ఎడ్యూకేషన్‌ను పెంచాను. ఇప్పుడు హైదరాబాద్ ప్యూచరిస్టిక్ టెక్నాలజీలకు వేదికగా మారింది. మేము గర్వంగా చెబుతున్నాం మేము మీదేశానికి సేవ చేస్తున్నాం అంటూ

అమెరికన్ కాన్సులెట్ జనరల్‌తో చెప్పారు. గతంలో ఎక్కువ ఫోన్ బిల్లు వస్తుందని నేను లోకేష్‌కు అమెరికా కూడా ఫోన్ చేయలేకపోయాను. దీంతో ఇతర దేశాల్లో పరిణామాలు చూశాను... సెల్‌ఫోన్ తేవాలని చెప్పాను. అయితే అప్పట్లో పేదరికం గురించి మాట్లాడేవారు...సెల్‌ఫోన్ ఎలా అన్నారు. ఇప్పుడు భర్త లేకుండా భార్య, భార్య లేకుండా భర్త జీవించగలుగుతున్నారు. అయితే వీరిద్దరూ సెల్ లేకుండా ఉండలేకపోతున్నారు' అంటూ సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఇప్పుడు తెలంగాణా రాష్ట్ర ఆదాయంలో 75 శాతం రెవెన్యూ హైదరాబాద్ నుంచే వస్తోంది.. ఐటీ సెక్టార్ తో పాటు వేర్వేరు రంగాల్లో తెలుగు వారే కీలకంగా ఉన్నారని తెలిపారు. కేవలం ఈ 25 ఏళ్లలోనే ఈ మార్పులన్నీ వచ్చాయి.. అమెరికాలో సిలికాన్ వ్యాలీ ఉంటే అమరావతిలో క్వాంటం వ్యాలీ ఉండాలన్న లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. మానవాళి జీవితంలో సాంకేతిక పరిజ్ఞానం మిళితం అయిపోయింది.. ఆర్థిక సంస్కరణలు, సాంకేతిక సంస్కరణలు భారత ముఖ చిత్రాన్ని మార్చేశాయి.. అందులో నేను కూడా కీలక భాగస్వామిని కావటం నా అదృష్టం.. గతంలో లైటెనింగ్ కాల్ చేయాలన్నా 7 రోజులు పట్టేది.. అలాంటి సవాళ్లన్నీ దాటుకుని ఆధునిక సాంకేతిక యుగంలోకి అడుగుపెట్టాం.. ఇప్పుడు మొబైల్ ఫోన్ మన జీవితాల్లో ముఖ్యమైన భాగస్వామిగా మారిందన్నారు. యంగ్ ఇండియా మన దేశానికి ఉన్న అతిపెద్ద అడ్వాంటేజ్.. క్వాంటం వ్యాలీ డీప్ టెక్నాలజీ ఇప్పుడు సరికొత్త విప్లవం.. డీప్ టెక్నాలజీ, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో ఏపీకి కొన్ని సానుకూలతలు ఉన్నాయి. ఏపీలో స్పేస్ సిటీ, స్పేస్ టెక్నాలజీ, డిఫెన్స్, ఏరో స్పేస్ టెక్నాలజీలో చాలా అవకాశాలు ఉన్నాయి.. ఎలక్ట్రానిక్స్ రంగంలోనూ పుష్కలంగా ఉన్నాయి. డ్రోన్లు యుద్దాలకు, పౌర సేవల కోసం ఉపయోగపడుతున్నాయి.. ప్రస్తుతం ఏపీలో ప్రభుత్వ సేవలను వాట్సప్ ద్వారా అందిస్తున్నాం.. ఆగస్టు 15 నుంచి వంద శాతం పౌరసేవలు వాట్సప్ ద్వారానే అందిస్తామని తెలిపారు. 2026 జనవరి 1 నుంచి అమరావతి క్వాంటం వ్యాలీ పార్క్ పనిచేయటం ప్రారంభం అవుతుంది.. ఒక ఎకోసిస్టం కూడా ఏర్పాటు అవుతుంది. వంద యూజ్ కేసెస్ కూడా పరీక్షిస్తాం.. ఇతర దేశాలతో పోలిస్తే ఏఐ వినియోగం భారత్ లోనే ఎక్కువ ఉంటుంది.. డేటా లేక్ పై ఏపీ ప్రస్తుతం పనిచేస్తోంది. జియో ట్యాగింగ్, సర్వీస్ డెలివరీ, ఆన్ లైన్ ÷ల్స్, క్లౌడ్ డేటా ద్వారా పాలన జరుగుతోంది.. రియల్ టైమ్ డేటా కూడా అందుబాటులోకి వచ్చింది. సీసీ కెమెరాలు, సెన్సార్లు, వేరబుల్స్ ద్వారా సమాచారం వస్తోంది. వీటిని విశ్లేషించాలంటే క్వాంటం కంప్యూటింగ్ అవసరం.. 42 పారామీటర్ల సమాచారాన్ని కూడా సేకరించి విశ్లేషించే అవకాశం ఉటుంది. సాయిల్ మాయిశ్చర్ లాంటి అంశాలను క్వాంటం కంప్యూటింగ్ తో అనుసంధానిస్తే అద్భుతాలు చేయొచ్చు.. ఈ రంగాల్లో స్టార్టప్ లు కూడా వస్తే విస్తృతమైన అవకాశాలు ఉంటాయి.. ఫార్మా రంగంలోనూ విశేషమైన పరిశోధనలు సాగించవచ్చు.. భారత్- యూఎస్ అతిపెద్ద ప్రజా స్వామ్యాలు సుదీర్ఘకాలం పాటు కలసి పనిచేస్తాయి.. సాఫ్ట్‌వేర్ లో భారత్ బలంగా ఉన్నా ఉత్పత్తుల విషయంలో చాలా బలహీనంగా ఉన్నాం.. ఓ మిషన్ తీసుకువచ్చి అమరావతికి క్వాంటం కంప్యూటర్ వచ్చేసింది అనుకోవటం లేదు.. ఈ రంగంలో ఓ ఎకో సిస్టంను తీర్చిదిద్దుదాం.. యుద్ధానికి మనుషుల్ని పంపించటం పాత విషయం అయిపోయిందన్నారు. ఇప్పుడు అంతా సాంకేతిక యుద్ధమే.. ఐక్య రాజ్య సమితి క్వాంటం కంప్యూటింగ్ సంవత్సరంగా ప్రకటించింది.. క్వాంటం శాటిలైట్ అందుబాటు లోకి వస్తే మనకు ఎంతో లబ్ది చేకూరుతుంది.. సాధారణ పౌరుడి వరకూ కంప్యూటర్ సాంకేతికతను తీసుకెళ్లేలా గతంలో ప్రయత్నాలు చేశాం.. అందుకే చాలా మంది ఐటీ నిపుణులు ఇక్కడి నుంచి తయారయ్యారు.. గతంలో ఐటీ మంత్రులు కేవలం గ్రాడ్యుయేట్లు మాత్రమే ఉండేవారు.. ఇప్పుడు ఐటీ మంత్రిగా కార్నెగీ

మెలన్ యూనివర్సిటీలో చదివిన లోకేష్ ఉన్నారు.. ఆయనకు ఓ విజన్ ఇస్తున్నా క్వాంటం వ్యాలీ ద్వారా వాటిని సాధించాలి.. ఈ మూమెంటంలో అంతా భాగస్వాములు కావాలని అన్ని బహుళజాతి సంస్థలకూ పిలుపును ఇస్తున్నానన్నారు. ఇప్పుడే పెట్టుబడులతో ముందుకు రావాలని కోరుతున్నాను.. భారత్ లో ఉత్పత్తిని తయారు చేసి ఇక్కడి మార్కెట్ నే వాడుకోండి.. ఇన్నోవేషన్ కు ఆకాశమే హద్దు.. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్.. అమరావతితో పాటు ఐదు ప్రాంతాల్లో ఈ తరహా హబ్ లను ఏర్పాటు చేశాం.. వాటిని వినియోగించుకోవాలని పరిశ్రమలను, స్టార్టప్ లను కోరుతున్నా.. వన్ ఫ్యామిలీ, వన్ ఎంటర్ ప్రెన్యూర్ ను తయారు చేయాలని లక్ష్యం ఇచ్చాం.. క్వాంటం కంప్యూటింగ్ సాంకేతికతను మరో స్థాయికి చేరుస్తుంది.. నేను నిత్యవిద్యార్థిని.. భవిష్యత్ సాంకేతికతను పాలనలో ఎలా సమ్మిళితం చేయాలన్నదే నా లక్ష్యం.. కేంద్ర సహకారంతో అన్ని లక్ష్యాలనూ సాధిస్తామని తెలిపారు. అమరావతికి అనేక ఐటీ సంస్థలు వస్తున్నాయని మంత్రి నారా లోకేశ్ అన్నారు. విజయవాడలో క్వాంటం కంప్యూటింగ్ వ్యాలీపై నిర్వహించిన నేషనల్ వర్క్‌షాప్‌లో ఆయన మాట్లాడారు. అధునాతన సాంకేతిక కేంద్రంగా అమరావతిని మారుస్తామన్నారు. క్వాంటమ్ టెక్నాలజీపై మరింత దృష్టి పెడుతున్నామని చెప్పారు. అమరావతికి రావాలని స్టార్టప్ సంస్థలను ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. చంద్రబాబు విజనరీ లీడర్‌షిప్ గురించి అందరికీ తెలుసని.. ఆయన ఎప్పుడూ సాంకేతికతకు పెద్దపీట వేస్తారని పేర్కొన్నారు.



# పాశమైలారం కెమికల్ ఫ్యాక్టరీలో భారీ పేలుడు

సంగారెడ్డి: సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు సమీపంలోని పాశమైలారం పారిశ్రామిక వాడలో ఉన్న సీగాచి కెమికల్స్ పరిశ్రమలో సోమవారం ఉదయం ఘోర ప్రమాదం సంభవించింది. రియాక్టర్ ఒక్కసారిగా పేలిపోవడంతో భారీ పేలుడు సంభవించడంతో పరిశ్రమ తునాతునకలైపోయింది. ఈ ఘటనలో ఇప్పటివరకు 10 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఉదయం 9 గంటల సమయంలో సీగాచి కెమికల్స్‌లో పని సాగుతున్న సమయంలో రియాక్టర్ ఒక్కసారిగా పేలిపోవడంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. పేలుడు ధాటికి కంపెనీ షెడ్డు పూర్తిగా కూలిపోయింది. మంటలు తక్కువ సమయంలోనే పరిశ్రమ మొత్తం వ్యాపించడంతో కార్మికులు బయటకు పరుగులు పెట్టారు. అయినప్పటికీ, పలువురు కార్మికులు మంటల్లో చిక్కుకుపోయారు. ఈ ప్రమాదంలో 10 మంది ప్రాణాలు కోల్పోయారు. వారిలో ఐదుగురు కార్మికులు మంటల్లో సజీవదహనమయ్యారు. మిగతా మృతుల మరణానికి తీవ్ర గాయాలు కారణమయ్యాయని తెలుస్తోంది. శిథిలాల కింద ఇంకా 15 మంది కార్మికులు చిక్కుకుపోయి ఉండొచ్చని అనుమానించడంవల్ల మృతుల సంఖ్య మరింత పెరిగే ప్రమాదం కనిపిస్తోంది. గాయపడ్డ 38 మందిలో 20 మందిని చందానగర్ ప్రభుత్వాస్పత్రికి, మరో 18 మందిని ఇస్నాపూర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే 8 ఫైరింజన్లు ఘటనాస్థలికి చేరుకొని మంటలను అదుపులోకి తేవడానికి తీవ్రంగా శ్రమిస్తున్నాయి. శిథిలాల తొలగింపునకు భారీ క్రేన్‌లు, హైడ్రా మిషన్‌లను రంగంలోకి దించారు. అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ పూర్తిగా కూలిపోవడంతో సహాయక బృందాలు శిథిలాల కింద చిక్కుకున్న వారిని వెలికితీసేందుకు ప్రాణాపాయంగా శ్రమిస్తున్నారు. ఇప్పటి వరకు ఆ భవనం నుంచి కేవలం ఆరుగురినే బయటకు తీయగలిగారు. కెమికల్ ఫ్యాక్టరీలో మంటలతో పాటు భారీగా విషవాయువులు విడుదలవడంతో పరిసర ప్రాంతాల్లో ఘాటైన వాసనలు వ్యాపించాయి. స్థానికులు ఉక్కిరిబిక్కిరవుతూ తమ ఇళ్లలోకి చెదురుమదురుగా చేరుకున్నారు. అప్రమత్తమైన అధికారులు సంఘటనా స్థలానికి ఎవరూ రావొద్దని హెచ్చరించారు. ఈ పేలుడు ఘటన రాష్ట్రాన్ని దిగ్భ్రాం÷-రతికి గురిచేసింది. పరిశ్రమలో భద్రతా ప్రమాణాలు పాటించారా లేదా అన్నదానిపై విచారణ కొనసాగుతోంది. శిథిలాల తొలగింపు తర్వాత అసలు ప్రమాద స్థాయి ఎంత పెద్దదో అర్థం కానుంది. పేలుడు తీవ్రతకు ఉత్పత్తి విభాగం ఉన్న భవనం కూలిపోగా.. మరో భవనానికి బీటలు వచ్చాయి. పరిశ్రమ లోపల మరికొందరు చిక్కుకున్నట్లు సమాచారం. కార్మికుల్లో పలువురు ఫోన్లు పనిచేయకపోవడంతో వారి కుటుంబసభ్యుల్లో ఆందోళన నెలకొంది. చికిత్స పొందుతున్న వారిలో మరికొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఘటనాస్థలాన్ని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఎస్పీ పరితోష్ పరిశీలించారు. సహాయక చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. పరిశ్రమ నుంచి ఘాటైన వాసనలు వెలువడుతున్నాయి. దీంతో పరిసర ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. రియాక్టర్ పేలడంతో ఈ ప్రమాదం జరిగి పరిశ్రమలో మంటలు ఎగిసిపడ్డాయి. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం సృష్టించింది. ఈ ప్రమాదంతో స్థానికులు, కార్మికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వారిని అక్కడి నుంచి దూరంగా పంపించివేసారు. పోలీసులకు సమాచారం తెలియడంతో సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులతో పాటు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు

సహాయక చర్యల్లో పాల్గొన్నారు. సంఘటన స్థలానికి పఠాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, మల్టీజోన్ టు ఐజీ సత్యనారాయణ, ఎస్పీ పరితోష్ పంకజ్ చేరుకున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

# జగన్ తన పాలనలో పలు విప్లవాత్మక సంస్కరణలు

అమరావతి,: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా పటిష్టం చేయడం మన ప్రధాన కర్తవ్యం అని పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. పార్టీకి నిజమైన బలం కార్యకర్తలేనని.. మన నాయకుడు వైఎస్ జగన్ శక్తి కూడా కార్యకర్తలేనని.. పార్టీ తన ప్రస్థానంలో అనేక రికార్డులు సృష్టించిందని అన్నారు. వైఎస్ జగన్ తన పాలనలో పలు విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చారు. పాలనలో డెలివరీ మెకానిజం డెవలప్ చేయడంతో పాటు, విద్య, వైద్యం వంటి కోర్ సెక్టార్స్‌ను ప్రతి గడపకు తీసుకెళ్ళారు. రాష్ట్రాన్ని అభ్యుదయ పథంలో నడిపించేందుకు, ఏమేం చేయాలో ఆలోచించి, వాటిని అమలు చేశారు. సంక్షేమానికి నిజమైన అర్థం చెప్పిన పాలన మనది. అదే కూటమి ప్రభుత్వంపై ఏడాది పాలనతోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వస్తోందని సజ్జల పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ మైనారిటీ విభాగం రాష్ట్ర స్థాయి సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశానికి పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వైఎస్సార్‌సీపీ మైనారిటీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఖాదర్ బాషా ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో పార్టీ మైనారిటీ విభాగం ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా, అసెంబ్లీ విభాగాల అధ్యక్షులతో పాటు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో వైఎస్సార్‌సీపీ మైనారిటీ విభాగం చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ..

మరో వైపు జగన్ ప్రజాదరణ నానాటికి మరింత పెరుగుతోంది. ఆయన ఎక్కడికి వెళ్లినా, స్వచ్ఛందంగా వేలాది మంది తరలి వస్తున్నారు. అందుకే ఆయన పర్యటనలు అడ్డుకోవాలని కూటమి ప్రభుత్వం కుట్రలు చేస్తోంది. ఇటీవల పలు ఆంక్షలతో జగన్ పల్నాడు జిల్లా పర్యటన అడ్డుకోవాలని చూస్తే, సాధ్యం కాలేదు. ఇప్పుడు నెల్లూరు జిల్లా పర్యటన అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. కేసులు పెట్టి ఎలాగైనా కట్టడి చేయాలని చూస్తున్నారు. పోలీసులను అడ్డు పెట్టుకుని రాష్ట్రంలో అరాచకం సృష్టిస్తున్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసింది. ప్రశ్నించే గొంతులు నొక్కుతోంది. ఎక్కడికక్కడ అణిచివేసే ధోరణితో పని చేస్తోంది. ఒక్క మాటలో చెప్పాలంటే రాష్ట్రంలో అప్రకటిత ఎమ్జ్గ÷న్సీ కొనసాగుతోంది. ప్రశ్నిస్తే కేసులు పెట్టి జైలుకు పంపే తప్పుడు సంప్రదాయానికి ఈ ప్రభుత్వం నాంది పలుకుతోంది. అయితే ఆ కేసులు ఎదుర్కొనే సత్తా మన నాయకుడికి ఉంది. రాష్ట్రంలో అవినీతి విచ్చలవిడిగా జరుగుతోంది. ఒక్క పథకం కూడా అమలు చేయకున్నా, లక్షల కోట్ల అప్పు చేస్తున్నారు.

న్నికలు ఎప్పుడొచ్చినా, మనం ధీటుగా ఎదుర్కోగలం. మనం సంస్థాగతంగా ఇంకా బలపడాలి. పార్టీ నెట్‌వర్క్ అనేది కేంద్ర కార్యాలయం నుంచి గ్రామస్థాయి వరకు వెళ్ళాలి. పార్టీలో అన్ని కమిటీల నియామకం పూర్తయితే 18 లక్షల మంది క్రియాశీలక సభ్యులవుతారు. అప్పుడు చంద్రబాబు చేస్తున్న దుర్మార్గాలు, రాష్ట్రానికి చేస్తున్న నష్టాలను ఇంకా గట్టిగా ప్రచారం చేయగలం. అలాగే మన పార్టీపై అదే పనిగా చేస్తున్న తప్పుడు ప్రచారాలను ధీటుగా ఎదుర్కోగలగుతాం. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు మేలు జరిగింది. ముఖ్యంగా మైనారిటీల సంక్షేమం గతంలో ఏనాడూ లేని విధంగా గత ప్రభుత్వంలో కొనసాగింది. మన పార్టీ ఎప్పుడూ మైనారిటీల పక్షాన నిలబడింది.

# టిడిపి గ్రాఫ్ రోజురోజుకూ పడిపోతోంది

అమరావతి: టీడీపీ ఎమ్మెల్యేలు దోపిడీ కార్యక్రమాల్లో మునిగిపోయారని పొలిట్ బ్యూరో సమావేశానికి 56 మంది గైర్హాజరు అయ్యారని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. ప్రజల సంక్షేమాన్ని గాలికొదిలేసి 15 మంది ఎమ్మెల్యేలు విదేశాల్లో విహరిస్తున్నారని మండిపడ్డారు. ఇసుక దోపిడీ చేస్తూ, మద్యం కమిషన్లు దండుకుంటూ వారంతా బిజీగా ఉన్నారు. అబద్దాలను నిజం చేయటానికి ఎల్లోమీడియా ద్వారా విషం చిమ్ముతున్నారని అంటూ అంబటి రాంబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. 2014-2019 మధ్య జనాన్ని మోసం చేసినందునే 2019 ఎన్నికలలో చంద్రబాబు ఓటమి పాలయ్యారు. రైతు రుణమాఫీ సహా ఎన్నో హామీలు ఇచ్చి ఏ ఒక్కటీ నెరవేర్చలేదు. అందుకే జనం ఓడించారు. 2024లో గెలిచాక కూడా మళ్ళీ జనాన్ని మోసం చేస్తున్నారు. జగన్ ఖజానాని ఖాళీ చేశారనీ అందుకే సంక్షేమాలను అమలు చేయలేదని అబద్దాలు మొదలు పెట్టారు. పెద్ద పెద్ద కాంట్రాక్టులన్నీ లోకేష్ కమీషన్లు తీసుకుని టెండర్లు పిలుస్తున్నారు. రెండు లక్షల కోట్లు అప్పు చేసి అమరావతి నిర్మాణం చేయాలని చంద్రబాబు చూస్తున్నారు. ఈ ఒక్క ఏడాదే దుర్మార్గపు పాలన చేశారు. రానున్న రోజుల్లో ఇంకా పరమ దుర్మార్గపు పాలన చేస్తారు' అంటూ అంబటి రాంబాబు మండిపడ్డారు. 'గంజాయి ఎక్కడ పడితే అక్కడ దొరుకుతోంది. మహిళలపై దారుణాలు జరుగుతున్నాయి. కుప్పంలోనే ఒక మహిళను చెట్టుకు కట్టేసి కొడితే ఏం చేశారు?. డైలాగులు చెప్పినంత సీరియస్‌గా పరిపాలన చేయటం లేదు. లోకేష్ కు సిగ్గు ఉంటే టెన్త్ మూల్యాంకనం తప్పిదాలకు బాధ్యత వహించి రాజీనామా చేయాలి. లోకేష్‌కు అలాంటి సిగ్గు లేదు. చంద్రబాబు చేతిలో పాలన లేదు.. అంతా లోకేషే. ఇన్నేసి దుర్మార్గాలు చేస్తూ సుపరిపాలన అని ఎలా చెప్తారు?' అంటూ అంబటి రాంబాబు ప్రశ్నించారు. జగన్ అంటే చంద్రబాబుకు విపరీతమైన ఈర్ష్య, భయం. కూటమి ఎమ్మెల్యేల గ్రాఫ్ పడిపోతోందని ఎల్లో మీడియానే చెప్తోంది. ఎమ్మెల్యేలేమో చంద్రబాబు గ్రాఫే పడిపోయిందని చెప్తున్నారు. ఒక్క సంవత్సరంలోనే ఈ స్థాయిలో గ్రాఫ్ పడిపోవటం ఏ రాష్ట్రంలో కూడా జరగలేదు. వైఎస్సార్‌సీపీ నేతలపై తప్పుడు కేసులు పెట్టడానికే పోలీసు వ్యవస్థను వాడుకుంటున్నారు. ఎండీయూ వాహనాలు, వాలంటీర్లను తొలగించి సామాన్యులను కూడా వేధిస్తున్నారు. చంద్రబాబు మాటలను ఆయన పార్టీ వారే వినిపించుకోవటం లేదు.

వేగుచుక్క
పీడిత ప్రజల గొంతుక...

# ఎస్సెస్సీ టాపర్లను సన్మానించిన ఎమ్మెల్యేలు, కలెక్టర్.

వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, జూన్ 30 :



పదవ తరగతి 2024 - 2025 వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించి టాపర్లుగా నిలిచిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులను జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఘనంగా సన్మానించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో సోమవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉన్నారని, అంకితభావంతో విధులు నిర్వర్తిస్తూ నాణ్యమైన విద్యను బోధిస్తే మరింత మెరుగైన ఫలితాలు వస్తాయని అన్నారు. ఇదివరకటితో పోలిస్తే ప్రభుత్వ బడులలో ఉత్తీర్ణత ఎంతో మెరుగుపడిందని, ఇదే స్ఫూర్తితో వచ్చే విద్యా సంవత్సరం మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని హితవు పలికారు. ప్రత్యేకించి ప్రభుత్వ బడుల నిర్వహణ మెరుగయ్యేలా మహిళా ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ చూపాలని, తమ సొంత ఇంటిని తీర్చిదిద్దుకునే విధంగానే సర్కారీ బడులలో ప్రమాణాలు మెరుగుపడేలా చొరవ చూపాలన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో సదుపాయాల మెరుగుదల కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులను వెచ్చిస్తోందని, దీనిని దృష్టిలో పెట్టుకుని అన్ని బడులలో విద్యార్థులు సంఖ్య గణనీయంగా పెరిగేలా చూడాలన్నారు. చక్కగా పనిచేసే వారిని తప్పనిసరిగా ప్రోత్సహిస్తామని, ప్రతి ఒక్కరు తమ విధులకు పూర్తి న్యాయం చేస్తూ, విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ, విద్యా, క్రీడ, పర్యాటక రంగాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రభుత్వ అభిమతానికి అనుగుణంగా ప్రతి పాఠశాలలో సౌకర్యాలు, విద్యా బోధన మెరుగుపడేలా కృషి చేయాలని విద్యా శాఖ అధికారులకు సూచించారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు సైతం ప్రభుత్వ బడులను ఆదర్శంగా తీసుకునేలా తీర్చిదిద్దాలని అన్నారు. ఉజ్వల భవిష్యత్తు కలిగిన విద్యార్థులు మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు వంటి వాటి బారిన పడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ విషయంలో సీఎం ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తున్నారని అన్నారు. చాలాకాలం నుండి పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను ఇటీవలే ప్రభుత్వం పూర్తి చేసిందని గుర్తు చేశారు.

కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, ఇదివరకటి రెండు సంవత్సరాలలో పోలిస్తే, ఈసారి పదవ తరగతిలో జిల్లాలో సగటు ఉత్తీర్ణత మెరుగుపడిందని అన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో మరింత మెరుగైన ఫలితాల సాధన కోసం ఇప్పటినుండే నాణ్యమైన విద్యా బోధనపై దృష్టిని కేంద్రీకరించాలని విద్యా శాఖ అధికారులకు సూచించారు. గణితం, ఆంగ్లం, సామాన్య శాస్త్రం వంటి సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, ప్రత్యేక తరగతులు నిర్వహించాలని అన్నారు. మండల స్పెషల్ ఆఫీసర్లు, జిల్లా అధికారులకు క్రమం తప్పకుండా ప్రభుత్వ పాఠశాలలను సందర్శిస్తూ, నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రతి పాఠశాలలో కనీస మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా వసతుల కొరత ఉంటే ప్రతిపాదనలు పంపాలని సూచించారు. ఎస్సెస్సీలో మెరుగైన ఫలితాల సాధన, అందుబాటులోకి వచ్చిన సౌకర్యాలు, నాణ్యమైన విద్యా బోధన గురించి విస్తృతంగా ప్రచారం చేస్తూ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా చూడాలన్నారు.



# ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే ప్రమాదం

**హైదరాబాద్:** పరిశ్రమల భద్రతపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడంతోనే పాశమైలారం ప్రమాదం జరిగిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ధ్వజమెత్తారు. పాశమైలారం పరిశ్రమ పేలుడు ఘటనపై మాజీ మంత్రి, హరీష్ రావు తీవ్రంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. నేపాశమైలారం పారిశ్రామిక వాడలో ఘోర ప్రమాదంలో గాయపడినవారిని హరీష్ రావుతో పాటు జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ రావు కలిసి పటాన్ చెరులోని ధ్రువ ఆసుపత్రిని సందర్శించారు. ఐసీయూలో చికిత్స పొందుతున్న క్షతగాత్రుల పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ.. ప్రమాదం జరిగి ఐదు గంటలు గడుస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి చర్యలు కనిపించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రమాద సమయంలో పరిశ్రమలో 150 మంది వరకు కార్మికులు ఉన్నారని, అయితే ఇప్పటివరకు 60 మంది ఆచూకీ లభించకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు. అస్పత్రిలో 11 మంది గాయపడిన వారు చికిత్స పొందుతుండగా.. వీరిలో ఇద్దరి పరిస్థితి అత్యంత విషమంగా ఉందన్నారు. వెంటనే మెరుగైన వైద్యం అందించాల్సిన అవసరం ఉందని.. దీనికోసం జిల్లాకు చెందిన ఎస్పీ, కలెక్టర్ లను ఫోన్ ద్వారా సంప్రదించి.. పరిస్థితి విషమంగా ఉన్న వారిని హైదరాబాద్‌కు తరలించి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. అంతేకాకుండా, ఈ ఘటనలో మరణించిన కార్మిక కుటుంబాలకు తక్షణమే రూ. కోటి ఎక్స్‌గ్రేషియా, గాయపడిన వారికి రూ. 50 లక్షలు ఇవ్వాలని ప్రభుత్వంను ఆయన డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలు తమ బంధువుల ఆచూకీ లేక ఆందోళనకు గురవుతున్నాయని తెలిపారు.

## బనకచర్లకు అనుమతులు ఇవ్వలేం



న్యూఢిల్లీ: పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వలేమని కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ స్పష్టం చేసింది. ప్రాజెక్టుపై అనేక అభ్యంతరాలు వచ్చాయని, అనుమతులు ఇవ్వాలంటే గోదావరి వాటర్ డిస్ప్యూట్ ట్రైబ్యునల్ (జీడబ్ల్యూడీటీ) తీర్పును పరిశీలించాల్సి ఉందని తెలిపింది. పర్యావరణ అనుమతులకు సీడబ్ల్యూసీని సంప్రదించడం అత్యవసరమని కమిటీ అభిప్రాయపడింది.

బనకచర్ల ప్రాజెక్టును ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేపట్టినట్లు ఏపీ ప్రభుత్వం ఇచ్చిన నివేదికను నిపుణుల కమిటీ పరిశీలించింది. అయితే, 1983లో గోదావరి ట్రైబ్యునల్ ఇచ్చిన తీర్పునకు విరుద్ధంగా ఈ ప్రాజెక్టు నిర్మిస్తున్నారని అభిప్రాయపడింది. ఈ ప్రాజెక్టులో నీటి నిల్వపై కేంద్రంతో అధ్యయనం, రెండు రాష్ట్రాలకు సంబంధించిన అంశాలకు అన్ని అనుమతులు, పర్యావరణ ప్రభావంపై అంచనా వేసిన తర్వాతే ప్రాజెక్టుకు పూర్తిస్థాయి అనుమతివ్వడానికి సాధ్యమవుతుందని నిపుణుల కమిటీ తేల్చి చెప్పింది. ఈ మేరకు బనకచర్ల ప్రాజెక్ట్ కోసం ఆంధ్రప్రదేశ్ పంపిన ప్రతిపాదనలను తిప్పిపంపింది. బనకచర్ల ప్రాజెక్ట్‌కు అనుమతులు ఇవ్వాలంటే సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ) పరిశీలించాల్సి ఉందని.. ఈ మేరకు సీడబ్ల్యూసీని అప్రోచ్ కావాలని ఏపీకి సూచించింది. సీడబ్ల్యూసీతో కలిసి ఫ్లడ్ వాటర్ అవేలబులిటి అస్సెస్ చేయాలని పేర్కొంది. అంతరాష్ట్ర జల వివాదానికి క్లియరెన్స్ తెచ్చుకోవాలని ఆంధ్రప్రదేశ్‌కు సూచించింది.

కాగా, ఏపీ ప్రతిపాదించిన బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్రానికి చాలా ఫిర్యాదులు అందాయి. ఈ ప్రాజెక్టును మొదటి నుంచి తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకించింది. బనకచర్ల ప్రాజెక్ట్ వల్ల తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతోందని.. వెంటనే ఈ ప్రాజెక్టును ఆపాలని కేంద్రానికి ఫిర్యాదులు చేసింది. ఈ క్రమంలో బనకచర్ల ప్రాజెక్ట్ కోసం ఏపీ పంపిన ప్రతిపాదనలను కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ పరిశీలించింది. బనకచర్ల ప్రాజెక్ట్‌పై అభ్యంతరాలు వ్యక్తం చేసిన కమిటీ.. అనుమతులు ఇవ్వడానికి తిరస్కరించింది. బనకచర్ల ప్రాజెక్ట్‌కు పర్యావరణ అనుమతులు ఇవ్వాలంటే గోదావరి ట్రిబ్యూనల్ తీర్పు పరిశీలించాల్సి ఉందని స్పష్టం చేసింది

. ప్రాజెక్ట్ పర్యావరణ అనుమతుల కోసం సీడబ్ల్యూసీని సంప్రదించడం తప్పనిసరని పేర్కొంది. బనకచర్ల ప్రాజెక్ట్ గోదావరి ట్రిబ్యునల్ తీర్పునకు వ్యతిరేకమంటూ అనేక ఫిర్యాదులు వచ్చాయని కమిటీ వెల్లడించింది.

# ఆర్థిక ఇబ్బందులున్నా హామీలు అమలు చేస్తున్నాం.

- ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ.

వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, జూన్ 30:



ఆర్థిక ఇబ్బందులున్నా కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. నిజామాబాద్ పట్టణంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిజామాబాద్ అర్బన్ నియోజక వర్గంలోనీ పలు కాలనీల లోని బాధితులకు సీఎం సహాయ నిధి నుండి నిధులు మంజూరు చేయించడం జరిగిందనీ అన్నారు. అనారోగ్యంతో అప్పుల పాలైన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎంతో కొంత ఉపశమనం కలిగిస్తాయని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు అర్హులకు అందిస్తామని తెలిపారు. రుణమాఫీ చేసి చూపించాం.. రైతు భరోసా అందిస్తు న్నామని పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగ యువకులు స్వయం ఉపాధి దక్కుతుందన్నారు.




# 72 గంటల "కళాశాలల బంద్".

### విజయవంతం చేయాలని పీడీఎస్ యు పిలుపు.

వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, జూన్ 30:

పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ ల విడుదల చేయాలని పిడిఎస్ యు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జూలై (2,3,4 )72 గంటల డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్, ప్రొఫెషనల్ కళాశాలల బంద్ ను విద్యార్థులు, కళాశాలల యాజమాన్యాలు సహకరించి బంద్ ను విజయవంతం చేయాలని పిడిఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ కోరారు. ఈ మేరకు నగరంలో నీలం రామచంద్రయ్య భవన్లో పిడిఎస్ యూ ఆధ్వర్యంలో బంద్ ప్లకార్డ్స్ విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని రేవంత్ రెడ్డి సర్కార్ నిర్వీణ్యం చేస్తుందని, కళాశాలల్లో పేద విద్యార్థులు తమ సర్టిఫికెట్స్ తీసుకోలేని పరిస్థితుల్లో ఉన్నారని, ఇంజనీరింగ్ మరియు ప్రొఫెషనల్ కళాశాలలో కోర్స్ ఫీజు వసూలు చేస్తున్నారని, ఈ విద్యా సంవత్సరం కళాశాలలు విద్యార్థుల నుండి ముందుగానే డబ్బులు చెల్లించుకొని ఫీజు రియంబర్స్మెంట్ నిధులను విద్యార్థుల అకౌంట్స్ కి లింక్ కలిపి రియంబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేసే కుట్ర జరుగుతుందని అన్నారు. అదే విధంగా లక్షల రూపాయలు డొనేషన్స్ తీసుకొని ఇంజనీరింగ్ కాలేజీలు సీట్లు అమ్ముకుంటూ ఇంజనీరింగ్ కాలేజీలు వ్యాపారం చేస్తున్నాయని అన్నారు. వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని పేద విద్యార్థుల భవిష్యత్ ను నిలబెట్టాలని రాష్ట్ర ప్రభుత్వన్నీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యూ నాయకులు నిఖిల్, దేవిక, సాయి కిరణ్, దుర్గా ప్రసాద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం.

### నిర్బంధాన్ని ఖండిస్తూ వామపక్ష నాయకుల ఆగ్రహం.

వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, జూన్ 30:



కేంద్ర హోంమంత్రి అమిత్ షా నిజామాబాద్ పర్యటన సందర్భంగా వామపక్ష పార్టీ, ప్రజాసంఘాల నాయకులపై నిర్బంధాన్ని ఖండిస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టిబొమ్మను ధర్నాచౌక్ వద్ద సోమవారం దగ్ధం చేసి, నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పెద్ది వెంకట్రాములు, సీపీఐ జిల్లా నాయకులు రఘురాం మాట్లాడుతూ, అమిత్ షా పర్యటన సందర్భంగా వామపక్ష పార్టీల ప్రజాసంఘాల నాయకులను ముందస్తు పేరుతో అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లలో నిర్బంధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎలాంటి ఆందోళనలకు, నిరసనలకు పిలుపు ఇవ్వకున్నా ముందస్తు పేరుతో అరెస్టులు చేయడం అన్యాయమన్నారు. ఈ అక్రమ అరెస్టుల వల్ల వ్యక్తిగత బిజీ షెడ్యూల్ పనులను చేసుకోలేకపోతున్నారన్నారు. ఇది వ్యక్తి స్వేచ్ఛను హరించడమే అవుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ప్రముఖులు జిల్లా పర్యటనకు వచ్చినప్పుడల్లా ఇలా ముందస్తు పేరుతో అరెస్టులు చేయడం పోలీసులకు పరిపాటిగా మారిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. నిరసనలకు పిలుపునిచ్చిన సంఘాల నాయకులను అరెస్టు చేయడాన్ని అర్థం చేసుకుంటామని, కానీ నిరసనలకు పిలుపునివ్వని పార్టీల, సంఘాల నాయకులను అరెస్టుచేసి గంటల తరబడి పోలీసుస్టేషన్లలో కూర్చోబెట్టడం మానుకోవాలన్నారు. ప్రజలకోసం పనిచేసే వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాల నాయకులపై పోలీసు నిర్బంధాన్ని, అక్రమ, అరెస్టులను ఖండించాలని

ప్రజలకు ప్రజాస్వామ్య వాదులకు పిలుపునిచ్చారు. అమిత్ షా జిల్లా పర్యటన వల్ల ప్రజలకు, రైతులకు ఎలాంటి లబ్ధి చేకూరలేదన్నారు. ఇప్పటికే ప్రారంభించిన పసుపు బోర్డును

మరోసారి ప్రారంభించడం, వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. పసుపు బోర్డుకు అధికారులను, సిబ్బందిని, నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ ఎం.నరేందర్, జిల్లా నాయకులు డి.రాజేశ్వర్, కే.గంగాధర్, ఎం.సుధాకర్, డి.కిషన్, సీపీఎం జిల్లా నాయకులు బి.సుజాత పీ.డీ.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి కే.గణేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షురాలు అంజలి, వివిధ ప్రజాసంఘాల నాయకులు కిషన్, సృజన్, గంగాధర్ చరణ్, సంతోష్, లక్ష్మి, వసంత్, సాయిలు, నరేష్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.


# దేశంలో విస్తారంగా వర్షాలు

దిల్లీ: రుతుపవన ప్రభావంతో దేశంలో సోమవారం విస్తృతంగా వర్షాలు కురిశాయి. దీంతో దేశ రాజధాని దిల్లీతోపాటు ఉత్తర భారతంలో అనేక ప్రాంతాల్లోని ప్రజలకు వేసవి తాపం నుంచి ఉపశమనం లభించింది. రానున్న ఆరు నుంచి ఏడు రోజుల వరకూ ఈశాన్య, మధ్య, తూర్పు భారతావనిలో చాలా చోట్ల భారీ వర్షాలు కొనసాగుతాయని భారత వాతావరణ శాఖ(ఐఎండీ) వెల్లడించింది. వరద పరిస్థితులు ఎదుర్కొనే అవకాశం ఉన్న ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్ర, గుజరాత్, ఒడిశా, ఝార?ండ్ రాష్ట్రాల్లో పలుచోట్ల రెడ్ అలర్ట్ ప్రకటించారు. రానున్న నెల రోజుల్లో తెలంగాణ సహా దేశంలోని చాలా ప్రదేశాల్లో సాధారణం కన్నా ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ సోమవారం వెల్లడించింది. అయితే ఈశాన్య, తూర్పు భారతాలతో పాటు దక్షిణాదిలో సాధారణం కన్నా తక్కువ వర్షపాతం కురుస్తుందని వెల్లడించింది.మరోవైపు హిమాచల్ ప్రదేశ్‌లో భారీ వర్షాలు పలుచోట్ల విధ్వంసం సృష్టించాయి. భవనాలు కుప్పకూలాయి, కొండచరియలు విరిగి పడి రహదారులు మూసుకుపోయాయి. చంబా, కాంగ్రా, కులూ, మండీ, శిమ్లా, సోలన్, సిర్మోర్ జిల్లాల్లో వచ్చే 24 గంటల్లో వరద ముప్పు పొంచివుందని వాతావరణ శాఖ ప్రకటించింది. ఒడిశాలో ప్రధాన నదులు ఉద్ధృతంగా ప్రవహిస్తుండటంతో లోతట్టు ప్రాంతాలను ఖాళీ చేయిస్తున్నారు. బాలాసోర్, మయూర్‌భంజ్ జిల్లాల్లో సుబర్ణరేఖ, బుద్ధబలంగ్, జాలక, సోనో నదులు పొంగిపొర్లుతున్నాయి.

సుబర్ణరేఖ ప్రమాద స్థాయిని మించి ప్రవహిస్తోంది. బాలాసోర్, మయూర్‌భంజ్ ప్రాంతాల్లో సహాయ పునరావాస కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

దేశ రాజధానిలో తేలిక నుంచి ఒక మోస్తరు వరకూ వర్షాలు కురిశాయి. చండీగఢ్‌తో పాటు పంజాబ్, హరియాణాలలోని పలు ప్రాంతాల్లో విస్తృతంగా వర్షాలు కురిశాయి. ఈసారి నైరుతి రుతు పవనాలు సాధారణం కంటే ముందుగానే దేశవ్యాప్తమయ్యాయి.

# ఇంజినీరింగ్ పేమెంట్ సీట్ల భర్తీ వివరాలు ఎందుకివ్వరు?



హైదరాబాద్: ఇంజినీరింగ్ కోర్సుల్లో యాజమాన్య కోటా(బి కేటగిరీ) కింద పేమెంట్ విధానంలో భర్తీ చేసిన సీట్ల వివరాలు ఇచ్చేందుకు పది ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీలు నిరాకరించాయని, వాటి నుంచి సమాచారం ఎందుకు తీసుకోలేకపోయారని రాష్ట్ర ఉన్నత విద్యామండలిని సమాచార కమిషన్ నిలదీసింది. వివరణ ఇవ్వాలంటూ నోటీసులు జారీచేసింది. సమాచారం ఇవ్వాల్సిన బాధ్యత సదరు కళాశాలల ప్రిన్సిపాళ్లపైనా ఉందని గుర్తుచేసింది. రాష్ట్రంలోని పది ఇంజినీరింగ్ కళాశాలల్లో గతేడాది(2024-25) బీటెక్‌లో బి-కేటగిరీలో భర్తీ అయిన పేమెంట్ సీట్లు, దరఖాస్తు చేసిన విద్యార్థుల ర్యాంకులు, వారు చెల్లించిన రుసుములు.. వాటి తాలూకూ బ్యాంకు ఖాతాల వివరాలు, ఎంపికైన వారి మెరిట్ జాబితా తదితర వివరాలు ఇవ్వాలంటూ సమాచార హక్కు(స.హ) చట్టం కింద కిరణ్‌కుమార్‌పాటు మరికొందరు.. ఉన్నత విద్యామండలి ప్రజా సమాచార అధికారి(పీఐవో)కి గత ఏడాది డిసెంబరులో దరఖాస్తు చేశారు. ఆయా వివరాలు తమ వద్ద లేవని పేర్కొంటూ సదరు దరఖాస్తును మండలి ఆయా కళాశాలలకే పంపింది.దరఖాస్తుదారులు అడిగిన సమాచారం ఇవ్వాలని ఆయా విద్యా సంస్థల యాజమాన్యాలకు సూచించింది. అయినప్పటికీ ఏ ఒక్క యాజమాన్యమూ స్పందించలేదు. అనంతరం మండలి సూచన మేరకు దరఖాస్తుదారులు ఆయా వివరాలు ఇవ్వాలంటూ విడివిడిగా కళాశాలలకే దరఖాస్తు అందించినా స్పందన లేదు. ఈ నేపథ్యంలో వారు మళ్లీ రాష్ట్ర సమాచార కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన కమిషన్ ఉన్నత విద్యా మండలి తీరుపై ఆగ్రహం వ్యక్తంచేసింది. 'నిబంధనల ప్రకారం సీట్ల భర్తీ ప్రక్రియ పూర్తయిన తర్వాత ప్రతి ఇంజినీరింగ్ కళాశాల ఆయా వివరాలన్నీ మండలికి అందజేయాలి. అలా జరిగి ఉంటే అడిగిన వెంటనే సంబంధిత సమాచారాన్ని దరఖాస్తుదారులకు అందించి ఉండాలి. అలా ఎందుకు జరగలేదు. సమాచారం ఇవ్వాలంటూ స.హ చట్టం దరఖాస్తును నేరుగా కళాశాలల యాజమాన్యాలకు ఎలా పంపుతారు. బి-కేటగిరీ సీట్ల భర్తీకి అనుసరించిన విధానం ఏమిటి?' తదితర వివరాలు ఇవ్వాలంటూ మండలికి నోటీసులు జారీచేసినట్లు రాష్ట్ర సమాచార కమిషనర్ అయోధ్యరెడ్డి 'ఈనాడు'కు చెప్పారు.కళాశాల ప్రిన్సిపల్‌ను పీఐవోగా గుర్తించాంవర్సిటీకి అనుబంధంగా ఉన్న ప్రతి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్‌ను ప్రజా సమాచార అధికారి(పీఐఓ)గా గుర్తిస్తూ ఉమ్మడి రాష్ట్రంలోనే 2010లో అనంతపురం జేఎన్‌టీయూ ఆదేశాలు జారీచేసిందని ఈ సందర్భంగా అయోధ్యరెడ్డి స్పష్టంచేశారు.



# రాజాసాబ్‌ను కిరణ్ అబ్బవరం కాపీ కొట్టాడా?



టాలీవుడ్ యంగ్ హీరో కిరణ్ అబ్బవరం కెరీర్‌లో వైవిధ్యమైన చిత్రాలు చేస్తూ ప్రేక్షకులని అలరిస్తున్నారు. హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా చిత్రాలు చేస్తున్నారు. ఇక ఇప్పుడు ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం కె రాంప్.. ఈ చిత్రానికి జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్నారు. యుక్తి తర్జా కథానాయికగా నటిస్తున్న ఈ సినిమాను హాస్య మూవీస్ మరియు రుద్రాంశ్ సెల్యులాయిడ్స్ బ్యానర్లపై రాజేష్ దండ మరియు శివ బొమ్మక్ నిర్మిస్తున్నారు. ఈ రోజు చిత్ర యూనిట్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేతులతో లుంగీ పట్టుకుని స్టైల్‌గా ముందుకు నడుస్తున్న విధానం అభిమానులను ఆకట్టుకుంటోంది. ఆయన వెనుక భాగంలో ÷ర్ ఎఫెక్ట్‌లతో తయారైన హార్ట్ షేప్ బాటిల్స్ డెకరేషన్ బాగుంది. ఫస్ట్ లుక్ పోస్టర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అయితే కొన్ని వర్గాలు ఈ పోస్టర్ డిజైన్‌ను ప్రభాస్ నటించిన 'రాజాసాబ్' మూవీ పోస్టర్‌కు పోలికలు ఉన్నాయని అంటున్నారు. ఈ విషయం పై యూనిట్ ఇంకా స్పందించలేదు. ఇక ఈ సినిమాకు చేతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తున్నారు. కిరణ్ అబ్బవరం ? చేతన్ భరద్వాజ్ కలయికలో ఇది మూడో చిత్రం. గతంలో వీరిద్దరి కలయికలో వచ్చిన 'ఎస్ఆర్ కళ్యాణమండపం', 'వినరో భాగ్యము విష్ణు కథ' చిత్రాలు మంచి స్పందన పొందాయి. ఇప్పుడు ముచ్చటగా మూడోసారి ప్రేక్షకులని అలరించేందుకు సిద్ధమయ్యారు. రాంప్ చిత్రం 2025లో దీపావళి సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. మాస్ కామెడీ, ఎమోషన్స్, యాక్షన్ అంశాలతో ఈ సినిమా మంచి హైప్‌ను సొంతం చేసుకుంటోంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్ తో సినిమాపై ఆసక్తి మరింత పెరిగింది. మరి కిరణ్ అబ్బవరం ఈసారి బాక్సాఫీస్ దగ్గర ఏ మేరకు మెప్పిస్తారో చూడాలి. ఇక ఇదిలా ఉంటే కిరణ్ అబ్బవరం సతీమణి రహస్య గోరఖ్ ఈ ఏ డాది మేలో

# సెంటిమెంట్‌తో పాటు ఎమోషన్స్

తమ్ముడు చిత్రంపై దర్శకుడు శ్రీరామ్ వేణు సంక్రాంతికి వస్తున్నాం' బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణంలో వస్తున్న మరో సూపర్ హిట్ మూవీ 'తమ్ముడు'. నితిన్ హీరోగా దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి శ్రీరామ్ వేణు దర్శకత్వం వహిస్తున్నారు. లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలక పాత్రలు పోషిస్తున్నారు. 'తమ్ముడు' సినిమా జూలై 4న వరల్డ్ వైడ్ గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ నేపథ్యంలో మూవీ హైలైట్స్ ను డైరెక్టర్ శ్రీరామ్ వేణు వివరించారు.

'తమ్ముడు' సినిమాలో ఫ్యామిలీ ఎమోషన్స్ తో పాటు డిఫరెంట్ లేయర్స్ ఉంటాయి. ట్రైలర్ లో కథ ఎలా ఉండబోతుందో చెప్పాం. సెన్సార్ వాళ్లు కొన్ని కట్స్ చెప్పారు. మేము ఆ కట్స్ వద్దు అనుకున్నాం. ఒప్పుకుంటే యు బై ఎ సర్టిఫికెట్ ఇచ్చేవాళ్లు. సినిమాలోని ఎస్సెన్స్ ను సరిగ్గా ప్రేక్షకుల దగ్గరకు తీసుకెళ్లాలనే కట్స్ లేకుండా ఎ సర్టిఫికెట్ తీసుకున్నాం. ఇది మా అందరి ఉమ్మడి నిర్ణయం. దిల్ రాజు గారు ఒక్కరే ఈ డెసిషన్ తీసుకోలేదు. సినిమాలో అంతగా హింస లేదు. ఈ కథలో హీరోతో పాటు ఐదుగురు లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ, స్వసిక విజయన్, దిత్య ముఖ్యమైన పాత్రలు చేశారు. హీరో అంటే ఇంత లెంగ్త్ ఉండాలి అనేది 'తమ్ముడు'లో ఉండదు. హీరోతో పాటు ఐదుగురు వుమెన్ క్యారెక్టర్స్ బలంగా ఉంటాయి.

'తమ్ముడు' కథ విని దిల్ రాజు గారు బ్జడెట్ గురించి ఆలోచించకుండా ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించారు. తమ్ముడు' ప్రమోషన్స్ లో అందరూ పాల్గొంటున్నారు. పోస్ట్ ప్రొడక్షన్ బిజీ వల్ల నేను ఎక్కువగా పార్టిసిపేట్ చేయలేకపోతున్నా. ప్రమోషన్స్ కు డైరెక్టర్స్ లీడ్ తీసుకోవడం అనేది ఇప్పుడు ట్రెండ్ గా మారింది. మేమూ అదే ఫాలో అవుతున్నాం. ఒక గర్వం నిలబడటానికి జరిగిన యుద్ధమే తమ్ముడు మూవీ.

# జూలై 11న మిరపకాయ్ రీ రిలీజ్

మాస్ మహారాజ రవితేజ మళ్లీ తన అభిమానులకు ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ మూవీని అందించేందుకు రెడీ అయ్యాడు. రవితేజ నటించిన 'మిరపకాయ్' మూవీ గురించి అందరికీ తెలిసిందే. ఈ సినిమాను దర్శకుడు హరీష్ శంకర్ తెరకెక్కించగా, ఈ సినిమాలో రవితేజ యాక్టింగ్‌కు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. ఇప్పుడు ఈ సినిమాను రీ-రిలీజ్ చేసేందుకు చిత్ర యూనిట్ రెడీ అవుతోంది. జులై 11న 'మిరపకాయ్' చిత్రాన్ని రీ-రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు.



హనుమాన్ మీడియా ఈ సినిమాను రీ రిలీజ్ చేస్తున్నారు, ఈ సినిమాలో అందాల భామ రిచా గంగోపాధ్యాయ్, దీక్షా సేత్ హీరోయిన్లుగా నటించగా, రమేష్ పుప్పల ఈ చిత్రాన్ని ప్రొడ్యూస్ చేశారు. థమన్ ఈ సినిమాకు సంగీతాన్ని అందించారు. 'మిరపకాయ్' మూవీ రీ-రిలీజ్ కోసం అభిమానులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు. అయితే ఈ సినిమాలో హీరోయిన్స్‌తో పాటు ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నది మరో క్యారెక్టర్.. రిచా గంగోపాధ్యాయ్ ఫ్రెండ్ పాత్రలో కనిపించిన స్నిగ్ధ. నటనా శైలితో పాటు తన ప్రత్యేకమైన వాయిస్‌తో ప్రేక్షకులను ఆకట్టుకున్న స్నిగ్ధ, అప్పట్లో బాగా పాపులర్ అయ్యింది. తాజాగా 'మిరపకాయ్' రీ-రిస్ట్ ప్రకటన వెలువడిన నేపథ్యంలో, స్నిగ్ధ సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. 'మాస్ రాజా రవితేజ కుమ్మేసిన బ్లాక్‌బస్టర్ 'మిరపకాయ్' మళ్లీ థియేటర్లలోకి వస్తోంది. తప్పకుండా చూడండి!' అంటూ ఆమె ఓ పోస్ట్ కూడా చేసింది. అయితే ఆమె పూర్తిగా

# అదిరిపోయేలా హరిహర వీరమల్లు ట్రైలర్

కింగ్‌డమ్ మూవీ చూసాక చెప్పండి

హైట్ క్రియేట్ చేసిన నిర్మాత నాగవంశీపవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తొలిసారి నటిస్తున్న పిరియాడిక్ యాక్షన్ డ్రామా 'హరి హర వీరమల్లు' సినిమాపై ప్రేక్షకుల్లో భారీ ఆసక్తి నెలకొంది. తొలుత జూన్ 12న విడుదల కావాల్సిన ఈ చిత్రం, కొన్ని కారణాల వల్ల జూలై 24కు వాయిదా పడింది. అయితే ఈ లోపు అభిమానుల్లో ఉత్సాహం పెంచేందుకు జూలై 3న ట్రైలర్‌ని విడుదల చేయనున్నట్టు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. అయితే ఈ ట్రైలర్‌పై నిర్మాత నాగవంశీ సోషల్ మీడియా వేదికగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మీరు ఏమి ఊహిస్తున్నారో నాకు తెలియదు? కానీ జూలై 3న రండి. మీకో పెద్ద సర్‌ప్రైజ్ ఉంది! హరిహర వీరమల్లు ట్రైలర్ అసాధారణంగా ఉంటుంది. మీరు గతంలో ఎప్పుడు పవన్‌ని చూడని విధంగా చూస్తారు. అంతేకాదు దానిని ఫీల్ అవుతూనే దానిని గురించి చర్చిస్తారంటూ హైప్ క్రియేట్ చేశారు. ఈ వ్యాఖ్యలతో ఫ్యాన్స్ లో ట్రైలర్‌పై అంచనాలు ఆకాశాన్ని అంటుతున్నాయి. పవన్ కళ్యాణ్ యాక్షన్, డైలాగ్ డెలివరీ, స్క్రీన్ ప్రెజెన్స్ ఎలా ఉంటుందో చూడాలని వారు




ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ చిత్రం రెండు భాగాలుగా రూపొందుతోంది. పవన్ కళ్యాణ్ ఇందులో ఓ పోరాట యోధుడి పాత్రలో కనిపించనున్నారు. నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తుండగా, మ్యూజిక్ డైరెక్టర్ గా ఎం.ఎం. కీరవాణీ సంగీతాన్ని అందిస్తున్నారు. షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనులు దాదాపు పూర్తయిన ఈ సినిమా జూలై 24న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కానుంది. పీరియాడిక్ బ్యాక్‌డ్రాప్, గ్రాండ్ యాక్షన్ ఎలిమెంట్స్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమా, తెలుగు ప్రేక్షకులకే కాకుండా పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించనుంది. మరోవైపు నిర్మాత నాగ వంశీ తాజాగా విజయ్ దేవరకొండ నటిస్తున్న 'కింగ్‌డమ్' సినిమా గురించి కూడా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా పై సోషల్ మీడియాలో ట్రోల్స్ వస్తున్న విషయం తెలిసిందే. దీనిపై నాగ వంశీ స్పందిస్తూ..'కింగ్‌డమ్‌కు సంబంధించి ఏ పోస్ట్ చేసినా ట్రోల్స్ వస్తున్నాయనేది నిజం. కాకపోతే నన్ను నమ్మండి? సినిమా విడుదలయ్యాక, వెండితెరపై అద్భుతం

# పూరీ,ఛార్మితో కలసిపోయిన జెబిఎన్

టాలీవుడ్ దర్శకుడు పూరి జగన్నాథ్ దర్శకత్వంలో కోలీవుడ్ స్టార్ విజయ్ సేతుపతి కాంబినేషన్‌లో ఓ సినిమా వస్తుంది. డబుల్ ఇస్మార్ట్ వంటి డిజాస్టర్ తర్వాత ఎలాగైనా హిట్ కొట్టాలని పట్టుదలగా ఉన్నాడు పూరి. ఈ నేపథ్యంలో సేతుపతితో సినిమా కోసం కథ చాలా పవర్ఫుల్ గా రెడీ చేశాడని టాక్ ఉంది. పూరి, విజయ్ సేతుపతి కాంబోలో మొదటి సినిమా కావడంతో సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ టబూ, కన్నడ స్టార్ దునియా విజయ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. విజయ్ సేతుపతి సరసన సంయుక్త మీనన్ హీరోయిన్ గా నటిస్తోంది. కాగా ఈ సినిమాను పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై ఛార్మి, పూరి జగన్నాథ్ సంయుక్తంగా నిర్మాణం చేస్తున్నారు. అయితే ఇప్పుడు ఈ క్రేజీ ప్రాజెక్ట్ లో మరొక నిర్మాత వచ్చి చేరాడు. జేబీ మోషన్ పిచర్స్ అధినేత జెబి నారాయణ నిర్మాతగా పూరి సేతుపతి సినిమా కోసం పూరి కనెక్ట్స్ తో చేతులు కలిపారు. ఈ విషయాన్నీ అధికారికంగా ప్రకటించింది టీమ్. భారీ కాస్టింగ్‌తో తెరకెక్కుతోన్న ఈ చిత్రానికి విష్ణు రెడ్డి సీఈఓగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ లో బిజీగా ఉన్న ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ త్వరలోనే స్టార్ట్ కానుంది. వినిపిస్తున్న సమాచారం ప్రకారం ఈ సినిమాకు 'బెగ్గర్' తో పాటు 'భవతి బిక్షామ్ దేహి' అనే టైటిల్ కూడా పరిశీలనలో ఉన్నాయి.



# అల్లరి నరేశ్ ఆల్కహాల్ మూవీ

టాలీవుడ్‌లో మంచి టాలెంట్ ఉన్న ఆర్టిస్ట్స్‌లో అల్లరి నరేష్ కూడా ఒకరు. నటన పరంగా ప్రాణం పెట్టి ప్రేక్షకులకి మంచి వినోదం పంచేందుకు ఎంతో ప్రయత్నిస్తుంటారు. తన నటనతో ఎంత నవ్వించగలడో అంతే రీతిలో ఏడిపించగలడు ఈ అల్లరోడు. ఒకప్పుడు కామెడీ సినిమాలే చేసిన అల్లరి నరేష్ ఇప్పుడు జానర్ మార్చి సాలిడ్ కంటెంట్ ఉన్న సినిమాలు చేస్తున్నాడు. ఇప్పుడు అల్లరి నరేష్ తన 63వ సినిమాతో బిజీగా ఉండగా, ఈ మూవీకి సంబంధించి క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. అల్లరి నరేష్ తన కెరీర్‌లో సెకండ్ ఇన్నింగ్స్‌ను విభిన్న కథలతో విజయవంతంగా ముందుకు నడిపిస్తున్నాడు. నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. తాజాగా ఆయన మెహర్ తేజ్ దర్శకత్వంలో ఓ నూతన చిత్రంలో నటిస్తున్నారు. ఇది అల్లరి నరేష్ కెరీర్‌లో 63వ చిత్రంగా రూపుదిద్దుకుంటోంది.

